క్లుప్తంగా

నేడు ఉప్పల మల్సూర్ 25వ వర్ధంతి

మోతె : మండలంలోని సిరికొండ గ్రామంలో శనివారం జరిగే సూర్యాపేట తొలి శాసన సభ్యుడు అమరజీవి ఉప్పల మల్సూర్ 25వ వర్ధంతిని జయప్రదం చేయాలని ఎంసీపీఐ యూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వరికుప్పల వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్ధంతి సభకు అందరూ హాజరు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

క్రీడలు పోటీతత్వాన్ని పెంపొందిస్తాయి


జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ, జెడ్పీటీసీ

నేరేడుచర్ల : క్రీడలు యువతలో పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని ఎస్సై పి.పరమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి రమ, ప్రముఖ క్రైస్తవ సంగీత దర్శకుడు వీకె.ఎంఢ్రీ, వినోద్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దర్గా వద్ద నీటి వసతికి ఏర్పాట్లు


జాన్‌పహాడ్ దర్గా వద్ద బోర్ ఏర్పాటు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ భూక్యా గోపాల్

పాలకవీడు : మండలంలోని జాన్‌పహాడ్ దర్గా వద్ద ఈ నెల 25 నుంచి ఉర్సు ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో భక్తులకు నీటి సౌకర్యానికి బోర్ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీపీ భూక్యా గోపాల్ తెలిపారు. శుక్రవారం దర్గా వద్ద బోర్ ఏర్పాటు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దర్గా వద్ద మౌలిక సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకుపోగా తక్షణమే డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.13 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గోరి, జెడ్పీటీసీ మాళోతు బుజ్జి మోతీలాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌పీ సుబ్బారావు, నర్సింహారావు, వెంకటి, శోభన్, నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి


ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న జయ పాఠశాల నిర్వాహకులు

కోదాడ : విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాలను సాధించాలని కోదాడలోని జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ కోరారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్థాయిలో ఇటీవల నిర్వహించిన ఏఎస్‌రావు టాలెంట్ టెస్ట్‌లో పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించిన సందర్భంగా శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారిని ప్రత్యేకంగా అభినందించారు. 9వ తరగతికి చెందిన అక్షయ్, వేద, ఇఫ్రాస్నిమ్, హర్షవర్ధిని, 10వ తరగతికి చెందిన అక్షర మైత్రేయలు ర్యాంకులు సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం వేణు తెలిపారు.

ఎస్‌ఆర్‌ఎం పాఠశాలలో నలుగురు..

గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టణ ప్రాంత విద్యార్థులతో పోటీ పడి ర్యాంకులు సాధించడం అభినందనీయమని ఎంఈఓ సలీంషరీఫ్ అన్నారు. పట్టణంలోని ఎఆర్‌ఎం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు బి. సంతోష్, పి.ప్రణవ్, బి.కౌశిక్‌రెడ్డి, 10వ తరగతికి చెందిన రిషికార్తిక్‌లు డాక్టర్ ఏఎస్‌రావు టాలెంట్ టెస్ట్‌లో ర్యాంకులు సాధించడంతో శుక్రవారం వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఇసుక అక్రమంగా తరలిస్తున్న వాహనాలపై కేసు

అనంతగిరి: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్, ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అనుమతులు లే కుండా అనంతగిరి మండలం జగ్గయ్యపేట నుంచి గోండ్రియాల గ్రామం మీదుగా కోదా డకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను అ నంతగిరి పోలీసులు పట్టుకున్నారు. అదేవిధంగా దుర్గాపురం క్రాస్‌రోడ్డు వద్ద కోదాడ మండలం మంగలితండా గ్రామం నుంచి కోదాడ పట్టణానికి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. టిప్పర్ డ్రైవర్ గుడేటి రాజు, ట్రాక్టర్ డ్రైవర్ తేజావత్ సాయిబిక్కు, ట్రాక్టర్ ఓనర్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఇసుక టిప్పర్లు పట్టివేత

కోదాడరూరల్ : ఏపీ నుంచి తెలంగాణలోకి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక టిప్పర్లను రూరల్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. జగ్గయ్య పేట నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా కోదాడ వైపు వస్తుండగా రామాపురం క్రాస్‌రోడ్‌లో పట్టుకొని డ్రైవర్, ఓనర్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మంగళితండా నుంచి అక్రమంగా వస్తున్న ఓ ఇసుక ట్రాక్టర్‌ను కూడా పట్టుకొని కేసు చేసినట్లు తెలిపారు.

వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి



నేరేడుచర్ల : వివేకానందుని చిత్రపటానికి నివాళులర్పిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు


హుజూర్‌నగర్ : ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కార్యాలయంలో..

హుజూర్‌నగర్ : యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వివేకానంద విగ్రహ కమిటీ అధ్యక్షుడు పశ్య శ్రీనివాస్ రెడ్డి, సీఐ రామలింగారెడ్డి, విగ్రహ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు అన్నారు. వివేకానందుని జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై గల వివేకానందుడి కాంస్య విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకనంద అని అన్నారు. గుండా రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రవి, వివిధ పార్టీల నాయకులు సాముల శివారెడ్డి, యరగాని నాగన్న, దొంగరి వెంకటేశ్వర్లు, యల్లావుల రాములు, అంకతి అప్పయ్య, కోటా సూర్యప్రకాష్ రావు, పొట్టుముత్తు దయానంద్, కుక్కడపు రామ్మోహన్‌రావు, పాలిశెట్టి లక్ష్మీనరసింహారావు, మాశెట్టి అనంతరాములు, గుండు వెంకటేశ్వర్లు, గెల్లి అప్పారావు, నాయకులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడి అడుగుజాడల్లో నడవాలి

కోదాడరూరల్ : కోదాడ మండల పరిధిలోని తొగర్రాయిలో స్వామి వివేకనంద 162వ జయంతి (జాతీయ యువజన దినోత్సవం) వేడుకలను వివేకనంద యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ యువత స్వామి వివేకనంద అడుగుజాడల్లో నడవాలని సూచించారు. తదనంతరం 1992లో అయోధ్య రామజన్మభూమి కరసేవకు వెళ్లిన కన్నెబోయిన నారాయణ, అమరబోయిన కృష్ణయ్య కుటుంబసభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ లిక్కి గుర్వమ్మ, నందుల లక్ష్మీనరసింహాశాస్త్రి, యాదా సురేష్, మామిడి కాశయ్య, పోతురాజు గోపికృష్ణ, చాంద్, కార్తీక్, ఖాసీంబాబా, నరేష్, తేజ తదితరులు ఉన్నారు.

రిటైర్డు ఉద్యోగుల సంఘం భవనంలో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కార్యాలయంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు మోహినొద్దీన్, నర్సిరెడ్డి, రఘునాథ్, కేవీఎస్ మూర్తి, చంద్రశేఖర్, వీరారెడ్డి, ఎంఎస్‌ఎన్ రాజు, ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, మోహన్ రావు, రామాంజయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ..

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని హుజూర్‌నగర్‌లోని ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ, విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివేకనంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివేకానందుని జీవితం స్ఫూర్తిదాయకం

నేరేడుచర్ల : స్వామి వివేకానందుని జీవితం నేటి యవతకు స్ఫూర్తిదాయకం అని లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని జూనియర్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్ పర్సన్ బట్టు మధు, సుంకరి క్రాంతికుమార్, కార్యదర్శి రామస్వామి, ఉపాధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్ పార్టీ శ్రేణులతో కలిసి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్, సతీష్, నిఖిల్, నాగయ్య, శంకర్‌రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌లో వివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు


కోదాడరూరల్ : కరసేవకుడి కుటుంబసభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు


నేరేడుచర్ల : వివేకానందుని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

- ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ : అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాధారణ ఎన్నికల్లో 90 శాతం ఓట్లు నమోదు కావడం శుభ పరిణామమన్నారు. ఓటు నమోదుపై విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, అధికారులు పాల్గొన్నారు.

వీవీ హైస్కూల్.. విద్యావంతుల నిలయం

- అడిషనల్ డీసీపీ సురేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ సుంకి సురేందర్‌రెడ్డి

మఠంపల్లి : విద్యావంతులు, క్రీడాకారులకు వీవీ హైస్కూల్ నిలయమని పాఠశాల పూర్వ విద్యార్థి, అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సుంకి సురేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వీవీ హైస్కూల్ (మాంట్ ఫోర్టు) వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో విద్యావకాశాలు సక్రమంగా అందని రోజుల్లోనే వీవీ హైస్కూల్‌లో బోర్డింగ్‌తో చక్కని విద్యను అందించారని, దీంతో ఎంతో మంది చదువు, క్రీడల్లో రాణించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో హైదరాబాద్ టీఎస్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కె.కృష్ణయ్య, ఎంఈఓ చత్రునాయక్, ఫాదర్ మార్టిన్, ఎస్‌ఐ బాలకృష్ణ, ప్రిన్సిపాల్ బ్రదర్ వినోద్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలిగా శకుంతలారెడ్డి



గరిడేపల్లి: కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలిగా హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన కేతిరెడ్డి శంకుతలారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆలిండియా కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజింగ్ లాల్‌జీ దేశాయ్ ఉత్తర్వుల జారీ చేశారు. మండల పరిధిలోని కొండాయిగూడెం గ్రామానికి చెందిన కేతిరెడ్డి లచ్చిరెడ్డి ఫౌండేషన్ పేరుతో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నందుకు ఆమెకు ఈ పదవి దక్కిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కమిటీల ఎన్నిక

అనంతగిరి : ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనంతగిరి మండల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని నిర్వహించిన సమావేశానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ తూరగంటి అంజయ్య మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ అనంతగిరి మండల అధ్యక్షుడిగా కొండపల్లి సూరి, ఎంఎస్పీ అధ్యక్షుడిగా మీసాల వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఎంఎస్పీ జిల్లా కార్యదర్శిగా బొడ్డు కుటుంబరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శిగా కుక్కల కృష్ణమాదిగ, ఎంఎస్పీ జిల్లా సహాయ కార్యదర్శిగా కొండపల్లి జానును ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యలమర్తి రాము, కోటేశ్, దావీదు, తదితరులు పాల్గొన్నారు.

మట్టపల్లి హుండీల ఆదాయం రూ.16.54 లక్షలు

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ పర్యవేక్షణలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు, ఈఓ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయ ఆవరణలో హుండీల లెక్కింపు చేపట్టారు. 105 రోజులకు గాను ప్రధాన హుండీల ద్వారా రూ.15లక్షల 55వేలు, అన్నదానం హుండీ ద్వారా రూ.99,920తో కలిపి రూ. 16,5 4,920 ఆదాయం సమకూరిందని ధర్మకర్తలు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్ తెలిపారు.

బహిరంగ వేలాలు వాయిదా

మట్టపల్లి క్షేత్రంలో శుక్రవారం నిర్వహించిన తలనీలాలు సేకరణ, పూలు అమ్ముకునే హక్కులకు నిర్వహించిన బహిరంగ వేలం పాటలకు సరైన వేలం రాకపోవడంతో ఎండోమెంట్ అధికారులు వాయిదా వేశారు. త్వరలో మళ్లీ వేల పాటలు నిర్వహించే తేదీలు ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం శ్రీఆంజనేయ స్వామి దేవాలయ ఈఓ చలపతిరావు, అర్చకులు, పాలకమండలి సభ్యులు, శ్రీసాయి సేవా సంఘం భక్తులు పాల్గొన్నారు.

‘ఎంపీఓపై ఆరోపణలు అవాస్తవం’

మునగాల : మునగాల మండల పంచాయతీ అధికారి ఎస్.భూపాల్‌రెడ్డిపై కొందరు సర్పంచ్‌లు చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని మండలానికి చెందిన 19 మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు అన్నారు. ఈమేరకు శుక్రవారం వారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రియాంకకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మునగాలలో వారు విలేకరులతో మాట్లాడారు. బిల్లుల విషయంలో ఎంపీఓ కమీషన్ డిమాండ్ చేస్తున్నారన్నది అవాస్తమని తెలిపారు. సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు రావాల్సినవి ఏమీ లేవన్నారు. గ్రామ పంచాయతీల్లో పాలకవర్గం చేసిన తీర్మానాలే ఆమోదించడం జరుగుతుందని, దీనిలో ఎంపీఓ హస్తం ఉండదన్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ఈనెలాఖరున ముగుస్తుండడంతో వారికి రావాల్సిన కొన్ని బిల్లుల విషయంలో తమపై ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆరోపించారు. బడ్జెట్‌లో ఆమోదించని పనులకు బిల్లులు చెల్లించాలని సర్పంచ్‌లు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. సర్పంచ్‌లు ఎంపీఓపై కక్షసాధింపు చర్యతో వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కలెక్టర్ పూర్తిస్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

మధుర జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ..


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి నాగసైదులును సన్మానిస్తున్న వేమూరి సత్యనారాయణ

మునగాల : చిలుకూరు మండలం రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996- 97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు మండలంలోని నరసింహాపురంలో గల ఓ మామిడి తోటలో శుక్రవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాల్యంలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కిన్నెర నాగరాజు, బొడ్డు శ్రీనివాసరావు, సుధాకర్, ముత్తు, విజయ్, సత్యనారాయణ, వెంకటనారాయణ, నరేష్, లింగయ్య, మట్టయ్య, సుజాత, నాగమ్మ, ఉష, రాధాలక్ష్మి, శ్రీదేవి, నాగేశ్వరి, నాగశ్రీ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగికి సన్మానం..

కశ్మీర్ బోర్డర్‌లో బోర్డర్ సెక్యూరిటీ హెడ్‌కానిస్టేబుల్‌గా 21 సంవత్సరాలు దేశం కోసం విశిష్ట సేవలు అందించిన చిలుకూరు మండలం రామాపురం గ్రామానికి చెందిన పుసులూరు నాగసైదులును శుక్రవారం నర్సింహాపురంలో సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ సత్కరించారు. కార్యక్రమంలో కారింగుల సైదులు, బొమ్మ వాసుదేవరావు, సాగర్ల మట్టయ్య, బొడ్డు శ్రీనివాసరావు, కిన్నెర నాగరాజు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతలు పంపిణీ


మఠంపల్లిలో అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు


హుజూర్‌నగర్ : గోవిందపురంలో..

మఠంపల్లి : మండల కేంద్రంలోని 14 వార్డులో అయోధ్య రాములవారి అక్షింతలను శుక్రవారం అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు మఠంపల్లి శాఖ ఆధ్వర్యంలో వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్, భజరంగదళ్ కార్యకర్తలు సన్నాయి వాయిద్యాలు, మేళతాళాల నడుమ ఇంటింటికీ పంపిణీ చేశారు. ముందుగా అక్షింతల ఊరేగింపును శోభాయమానంగా నిర్వహించారు. కార్యక్రమంలో వినాయక చవితి ఉత్సవ కమిటీల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గోవిందపురంలో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని గోవిందపురంలో అయోధ్య శ్రీరామ అక్షింతలను శుక్రవారం పంపిణీ చేశారు. ముందుగా ఆంజనేయస్వామి ఆలయంలో అక్షింతల కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయాల్లో వైభవంగా కూడార్రై ఉత్సవం


మఠంపల్లి : మట్టపల్లి దేవాలయంలో కూడార్రై ఉత్సవం నిర్వహిస్తున్న అర్చకులు, ధర్మకర్తలు


హుజూర్‌నగర్ : కూడార్రై ఉత్సవంలో పాయసం గిన్నెలను తీసుకొస్తున్న మహిళలు


గరిడేపల్లి : పానుగోడులో..


హుజూర్‌నగర్ రూరల్ : బూరుగడ్డలో..

మఠంపల్లి : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాయలంలో శుక్రవారం కూడార్రై ఉత్సవాన్ని శ్రీవైష్ణవ సంప్రదాయంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానాచార్యులు బదరీ నారాయణాచార్యులు, నరసింహాచార్యులు గోదాదేవికి తిరుప్పావై సేవాకాలంలో భాగంగా ప్రత్యేక పూజలు, కూడార్రై ప్రసాద వితరణ గావించారు. అనంతరం శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈనెల 14న శ్రీగోదాదేవి, రంగనాయకుల స్వామి వార్షిక కల్యాణం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్ ఈవో నవీన్ తెలిపారు. ఈనెల 17తో ధనుర్మాసోత్సవాలు ముగుస్తాయన్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో.

హుజూర్‌నగర్ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం కూడార్రై ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతఃకాలార్చన జరిపి స్వామివార్లను భద్రపీఠంపై అర్చకులు అధిష్టింపజేసి విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలు, తిరుప్పావై పఠించారు. అమ్మవారిని పల్లకీలో అధిష్టింపజేసి దేవాలయ ప్రదక్షిణ గావించారు. మహిళలు 108 గిన్నెలతో పాయసాన్ని స్వామివారికి నివేదనగా సమర్పించారు. మహిళా భక్తులు హారతులతో నీరాజనాలు పట్టారు. కూడార్రై ఉత్సవంలో దేవాదాశాఖ సహాయ కమిషనర్ మహేందర్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేయించారు. ఆయనకు అర్చకులు స్వామివారి ప్రసాదం, శేష వస్త్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

పానుగోడులోని ఆలయంలో..

గరిడేపల్లి : మండల పరిధిలోని పానుగోడు గ్రామంలో గల శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కూడార్రై ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 108 గంగాలలో అమ్మవారికి ప్రసాదాన్ని నివేధించారు. దాతలు మల్లికంటి జానకిరాములు-సునితలు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జోగు సరోజినమ్మ, మాజీ చైర్మన్ ఎల్లావుల పిచ్చమ్మ, మేనేజర్ కొంకపాక మృత్యుంజయశాస్త్రీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో..

హుజూర్‌నగర్‌రూరల్ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో కూడార్రై మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంజరి ఉత్సవం, పాయసం నివేదనతో కూడార్రై ఉత్సవం, శ్రీగోదాదేవికి పంచామృతాలతో అభిషేకం, సేవాకాలం, ఆరగింపు, మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈవో ఎంపి లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్‌చార్యులు, శ్రీనివాసాచార్యులు, వినోద్‌కుమార్‌చార్యులు, పరావస్తు శ్రీనివాసాచార్యులు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కారు ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

మునగాల : మండలంలోని మాధవరం శివారులో గల నేలమర్రి క్రాస్ రోడ్డులో 65వ నంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. వివరాలు.. మాధవరం గ్రామానికి చెందిన నాగమణి వ్యవసాయ కూలీ పనులకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు అతి వేగంగా ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగమణికి తీవ్రగాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం 108 వాహనంలో సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కాగా ప్రమాదానికి కారణమైన కారు సమాచారాన్ని స్థానికులు మునగాల పోలీస్‌స్టేషన్‌లో అందించడంతో వారు మునగాల వద్ద కారును పట్టుకొని స్టేషన్‌కు తరలించారు మునగాల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రఫీకి నాయకుల నివాళి

కోదాడరూరల్ : మండలంలోని గుడిబండకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మండల కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండి. రఫీ (53) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ లంకెల అలివేలు మంగమ్మ, లక్ష్మీనారాయణరెడ్డి, రామారావు తదితరులు ఉన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరణ


చిలుకూరు : ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, సంఘం నాయకులు


హుజూర్‌నగర్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు

చిలుకూరు : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని శుక్రవారం ఎంఈఓ సలీమ్ షరీఫ్‌తో కలిసి ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక, ప్రాథకోన్నత పాఠశాల్లో విద్యార్థులకు చదువు చెప్పడం కంటే రికార్డులు, శిక్షణలకే ఉపాధ్యాయులకు సమయం సరి పోతోందని, శిక్షణల పేరుతో సమయం వృథా చేయకుండా విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యలగొండ శ్రీను, సురగాని లింగయ్య జిల్లా, మండల నాయకులు గుండు ఆదినారాయణ, ధనమూర్తి, రామాంజినేయులు, వీరబాబు, సురేష్, శివరాం ప్రసాద్, రామనర్సయ్య, నరసింహారావు, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగ సంఘం క్యాలెండర్..

పాలకవీడు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సీపీఎస్ ఉద్యోగ సంఘం క్యాలెండర్‌ను తహసీల్దార్ ఎస్.సైదులు ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. కొత్త ఏడాదిలోనైనా కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కె.యూసుఫ్, రాంబాబు, ప్రసాద్, నాగరాజు, శేఖర్, ప్రదీప్, జానీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మాతంగి ప్రభాకర్‌రావు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సూరేపల్లి దేవుడు, భూషణ్ బాబు, పులి దీనారాణి, బయ్యారపు శ్రీదేవి, శేషగిరి, శేఖర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, శైలజ, జనార్దన్‌రెడ్డి అస్మాముబిన్ మున్నిబేగం, శ్రీకాంత్, క్రాంతి బాయి, తదితరులు పాల్గొన్నారు.